

సిద్దిపేటలో నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

వివాహాలకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, మార్చి 27: సిద్దిపేట పట్టణంలో బుధవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలో బైరి అంజయ్య గార్డెన్‌లో నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్‌గౌడ్ కూతురు వివాహం, పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో ఎంపీడీవో సమ్మిరెడ్డి కుమార్తె వివాహం, రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ నాయకుడు కౌన్సిలర్ బింగి రాజేశం కుమారుడి నిశ్చితార్థానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండ మల్లయ్య గార్డెన్, వడ్డేపల్లి దయానంద్ గార్డెన్, వైశ్య కన్వెన్షన్ హాల్, నిమ్రా గార్డెన్, పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహాలకు హరీశ్‌రావు హాజరయ్యారు.

వెంకట్రామిరెడ్డికి సంఘీభావం

మెదక్ బీఆర్ఎస్ ఆభ్యర్థి వెంకట్రామిరెడ్డిని కలిసిన పలు సంఘాల నాయకులు

సిద్దిపేట, మార్చి 27: సిద్దిపేట కలెక్టర్‌గా, ఉద్యోగ నిర్వహణలో ఒక ఉద్యోగిగా కాకుండా సామాజిక బాధ్యతగా వెంకట్రామిరెడ్డి ప్రజలకు సేవలందించారని పలు సంఘాల ప్రతినిధులు అన్నారు. బుధవారం సిద్దిపేటలో మెదక్ బీఆర్ఎస్ లోక్‌సభ ఆభ్యర్థి వెంకట్రామిరెడ్డిని సిద్దిపేట ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్స్, ముస్లిం పెద్దలు, అడ్వకేట్ అసోసియేషన్, జిల్లా పద్మశాలీ సమాజం, సిద్దిపేట డాక్టర్స్ కలిసి సంపూర్ణ మద్దతు అని ముక్తకంఠంతో నినదించారు.

జీవవైవిధ్యం విధ్వంసం కాకుండా చూడాలి

కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్

సిద్దిపేట టౌన్, మార్చి 27: జీవవైవిధ్యం విధ్వంసం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'వృక్షశాస్త్రంలో జీవవైవిధ్య సంరక్షణ' అనే అంశంపై జాతీయ సదస్సు ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొక్కలను కల్టివేట్ చేయడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించవచ్చని ప్రొఫెసర్ రాంరెడ్డి అన్నారు. అనంతరం ప్రొఫెసర్ ముస్తఫా జీవవైవిధ్యం ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, సైంటిస్ట్ సుధాకర్‌రెడ్డి, ప్రొఫెసర్లు అరుణ, సదస్సు కన్వీనర్ రాణి, అధ్యాపకులు అయోధ్యరెడ్డి మధుసూదన్, సుదర్శనం, శ్రీనివాస్, శైలజ, ఫాతిమా, మదన్ మోహన్, పల్లవి , శ్యామ్‌సుందర్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, జార్ఖండ్ రాష్ట్రాల పరిశోధకులు పాల్గొనారు.

ముగిసిన వసంతోత్సవం

వసంతోత్సవం పాల్గొన్న భక్తులు

చేర్యాల, మార్చి 27: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో 60 ఏండ్లుగా కొనసాగుతున్న వసంతోత్సవం, డోలోత్సవం బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు మంగళగిరి శేషాచార్యులు మాట్లాడుతూ కామునిదహనం మొదలుకుని హోలీ పండుగ వరకు మూడు రోజుల పాటు కొనసాగే వసంతోత్సవం, డోలోత్సవాన్ని ఆలయంలో 60 ఏండ్లుగా అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు సరోజని, పద్మ, అనురాధ, శ్రీదేవి, లక్ష్మి, అన్నపూర్ణ, గీత, వనిత, తడ్క లింగమూర్తి, లక్ష్మణ్, కల్కి రమేశ్, దేవర నర్సిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, మార్చి 27: మండలంలోని నాగపురి గ్రామ వేణుగోపాలస్వామి ఆలయంలో మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. స్వామివారి ఉత్సవాల్లో భాగంగా సుదర్శన హోమం, రుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాలస్వామి తిరుకల్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు. ముగింపు పూజలకు మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యుడు చిరుమల్ల నర్సింహులు, నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి హాజరయ్యారు.

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- **డీఆర్డీవో జయదేవ్ ఆర్య**

మాట్లాడుతున్న జయదేవ్ ఆర్య

హుస్నాబాద్, మార్చి 27: వచ్చే ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీల ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఎన్నికల అనంతరం మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని డీఆర్డీవో జయదేవ్ ఆర్య సూచించారు. బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల సెర్ప్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ టార్గెట్లు పూర్తి చేసిన ఐకేపీ అధికారుల పనితీరు అభినందనీయమన్నారు. మహిళలకు స్వయంఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుండి పనిచేయాలన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రం సందర్శన

హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) లోని కుట్టు శిక్షణా కేంద్రాన్ని డీఆర్డీవో జయదేవ్ ఆర్య సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన యూనిఫామ్‌లను నిర్ణీత గడువులోగా అందజేయాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట అడిషనల్ డీఆర్డీవో మధుసూదన్, డీపెంలు విద్యాసాగర్, కరుణాకర్, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, ఏపీఎంలు శ్రీనివాస్, తిరుపతి, డీఎంజీ ప్రసాద్, సీసీలు భిక్షపతి, శివచరణ్, రవీందర్, తిరుపతి, రాజు, శ్రీలత, అశోక్, నాలుగు మండలాల వీవోలు పాల్గొన్నారు.

మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివి

హుస్నాబాద్, మార్చి 27: పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన అయిలేని మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా నాయకుడు అయిలేని మోహన్‌రెడ్డి 27వ వర్ధంతి జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన ఘనత మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు బొలిశెట్టి సుధాకర్, అయిలేని శంకర్‌రెడ్డి, ఇంద్రాల సారయ్య, శ్యామ్‌సుందర్, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, సునీత, పద్మ, సరిత, మల్లయ్య, సాయిలు, రాజు, కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, వెంన్న రాజు, బూరుగు కిష్టస్వామి, మైదంశెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా తెలంగాణ

- **ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

నాగపురిలో స్వామివారి కల్యాణోత్సవానికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, మార్చి 27: కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగపురి గ్రామ వేణుగోపాలస్వామి తిరు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ నివాస గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం తెలంగాణ పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా దేవాలయాల పునరుద్ధరణకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని గుర్తుచేశారు. వేణుగోపాలస్వామి ఆశీస్సులతో జనగామ, చేర్యాల ప్రాంతాల్లోని అన్ని గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో జీవనం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం చేర్యాల ప్రాంత అధ్యక్షుడు శివగారి అంజయ్య, మల్లన్న ఆలయ మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్, మాజీ సర్పంచ్ బండకింది సంతోషికరుణాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు భీమారాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు, జితేందర్‌రెడ్డి, ప్రజ్ఞాపురం నర్సింహులు పాల్గొన్నారు.

ప్రజలపై బీరప్ప ఆశీస్సులు ఉండాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 27: బీరప్పస్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న బీరప్ప(పెద్ద)పండుగకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కురుమ సంఘం పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో ఇటీవల మృతి చెందిన చెప్యాల శ్రీనివాస్, తిగుళ్ల రమేశ్ కుటుంబాలను జనగామ ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ ధూళిమిట్ట, మద్దూరు మండల శాఖల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్‌కుమార్, వైస్ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం,కురుమ సంఘం ధూళిమిట్ట, చేర్యాల మండల అధ్యక్షులు బర్మ రాజమల్లయ్య, శెవల్ల రాజయ్య, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్, మాజీ సర్పంచ్‌లు బండి చంద్రయ్య, ముక్క కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, రాంరెడ్డి, కురుమ సంఘం అధ్యక్షుడు మీస రామకిష్టయ్య, కురుమ సంఘం పెద్దలు, ఒగ్గు బీర్ల కళాకారులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 27: రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. మూడు నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ యాదగిరి, నాయకులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలి

- **డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి**

మాట్లాడుతున్న చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 27: కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి డీ4 కెనాల్ నుంచి కొండపాక మండలంలోని 11 గ్రామాలకు తక్షణమే నీళ్లు అందించాలని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొండపాక మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా డీ4 కెనాల్ నుంచి న్యాయంగా కొండపాక మండలానికి రావాల్సిన నీటిని వెంటనే విడుదల చేయాలన్నారు. రిజర్వాయర్ నిర్మాణ సమయంలో కొండపాక మండలానికి 11వేల ఎకరాలకు నీటిని అందించేలా నిబంధనలు ఉన్నప్పటికీ కొంత మంది నాయకుల అత్యుత్సాహంతో కొండపాక రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు రైతులను రెచ్చగొట్టి కొండపాకకు రావాల్సిన కాల్వను మట్టితో పూడ్చివేయడం వల్ల కొండపాక మండలంలోని అన్ని గ్రామాల్లో వరి పంట ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ విషయమై డీఈ అంజయ్యకు ఫోన్ చేసి అడుగ్గా గురువారంలోగా మట్టిని తీసి కొండపాకకు నీళ్లు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం మంగళవారం ఎన్నుకున్న కొండపాక మండల జర్నలిస్టు నూతన కార్యవర్గాన్ని ఆయన సన్మానించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, డైరెక్టర్లు సురేందర్ రావు, సింబయ్య పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

గజ్వేల్ దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 27: గజ్వేల్‌లోని ప్రభుత్వ జిల్లా దవాఖాన, మాతాశిశు సంరక్షణ కేంద్రాలను బుధవారం ఉదయం డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖానకు వచ్చే ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ప్రసవం కోసం వచ్చే గర్భిణులకు ఆరోగ్య సేవలు అందించాలని, సుఖప్రసవం జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవించిన అనంతరం తల్లీబిడ్డల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పుట్టిన బిడ్డకు వ్యాధినిరోధక టీకాలు వేయాలన్నారు. తద్వారా మాతా శిశు మరణాలను పూర్తిగా తగ్గించవచ్చని, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. దవాఖానలో పిల్లల వార్డులను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా దవాఖానలో మాతా శిశుసంరక్షణలో భాగంగా అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ సాయికిరణ్ ద్వారా వివరాలు తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి27: పీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని హుస్నాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభాకర్ అన్నారు. బుధవారం మద్దూరు పీహెచ్‌సీని ఆయన సందర్శించి, రికార్డులను తనిఖీ చేయడంతో పాటు రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

అనుమతులు లేకుండా రాళ్లు కొడితే చర్యలు

కొమురవెల్లి, మార్చి 27: అనుమతులు లేకుండా రాళ్లు కొడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఇన్‌స్పెక్టర్ సైదులు, కొమురవెల్లి తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని తపాస్‌పల్లిలో రైతు కంకణాల ఉప్పలయ్య, ఆయన కుమారులు ఎలాంటి అనుమతులు లేకుండా రాళ్లు కొట్టి కడీలు, కంకర, గనెట్ ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారని గ్రామస్తుల ఫిర్యాదుతో బుధవారం రాళ్లు కొట్టే స్థలాన్ని ఎస్సై నాగరాజుతో కలిసి వారు సందర్శించారు. ఆర్ఐ శ్రీనివాస్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఫిర్యాదు

ఎలాంటి అనుమతులు లేకుండా కొంత కాలంగా తపాస్‌పల్లిలో రాళ్లు కొట్టి కడీలు, కంకర, గనెట్ ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన పలువురు బుధవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పోచబోయిన లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

న్యాయం చేయాలని యువకుడి బైఠాయింపు

కొమురవెల్లి, మార్చి 27: తన కుటుంబానికి న్యాయం చేయాలని యువకుడు బస్సు ఎదుట బైఠాయించిన సంఘటన మండలంలోని గురువన్నపేటలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓరుగంటి లక్ష్మి ఇటీవల హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా ఈసీఐల్ బస్‌డిపోలో గురువన్నపేట నైట్‌హాల్ట్ బస్సు ఎక్కుతున్న క్రమంలో బస్సు డ్రైవర్ వెనక్కి తీయడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు నడిపిన డ్రైవర్ బాలకిషన్ బుధవారం గురువన్నపేటకు బస్సుపై డ్యూటీకి రావడంతో ఆమె కుమారుడు ప్రవీణ్ న్యాయం జరిగేవరకు బస్సును కదలనిచ్చేది లేదని బైఠాయించాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు ఆపిన ప్రవీణ్‌తో మాట్లాడి బస్సును పంపించారు. గంటకు పైగా బస్సు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించిన ప్రవీణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఎమ్మెల్యే పల్లాను సన్మానించిన మహిళలు

ఎమ్మెల్యే పల్లాను సన్మానిస్తున్న మహిళలు

చేర్యాల, మార్చి 27: మండల పర్యటనలో భాగంగా నాగపురికి వెళ్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కడవేర్గు గ్రామ మహిళలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మొదటిసారి గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యేని మహిళలు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, నాయకులు జి.లింగం, రాములు, కొమ్ముల యాదగిరి, బాలనర్సయ్య, అనందరం పాల్గొన్నారు.

నిధులు రద్దు చేయడం బాధాకరం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- **మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

బెజ్జంకి, మార్చి 27: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో మండలానికి రూ.20 కోట్లు వచ్చాయని, ఎన్నికల కోడ్ వల్ల రూ. 5 కోట్ల 30 లక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం లక్ష్మీపూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించకపోవడం బాధాకరమన్నారు. ప్రజలు, రైతులు అవస్థలు పడుతుంటే ఆయన పండుగల పేరుతో సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గూడెంలోని దళితుల సమస్యను ఎమ్మెల్యే పరిష్కరించాలని సూచించారు. గుగ్గిళ్లలో నిర్మించే ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్‌రావు, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, రాజయ్య, లక్ష్మారెడ్డి, దేవయ్య, శ్రీనివాస్, తిరుపతి, మోహన్, స్వామి పాల్గొన్నారు.

80శాతం చేరిన పన్నుల వసూలు

పట్టణంలో ఇంటిపన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

హుస్నాబాద్ టౌన్, మార్చి 27: హుస్నాబాద్ పట్టణంలో ఆస్తిపన్ను వసూళ్ల పర్వాన్ని అధికారులు వేగవంతం చేశారు. గడువు దగ్గర పడుతుండటంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆస్తిపన్ను వసూళ్ల కోసం మున్సిపల్‌లో అధికారులు నాలుగు బృందాలు ఏర్పాటు చేశారు. ఈ బృందాలు పట్టణంలోని ఇరువై వార్డుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పన్నుల వసూళ్లు నిర్వహిస్తున్నారు. బుధవారం వరకు పట్టణంలో 80శాతం వరకు పన్నుల వసూలు జరిగినట్లు ఇన్‌చార్జి ఆర్ఐ జాలిగాం శంకర్ తెలిపారు. మార్చి 31వ తేదీలోగా వందశాతం పన్నులు వసూళ్లు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఫంక్షన్‌హాల్‌కు తాళం వేసిన అధికారులు

చేర్యాలలో ఫంక్షన్‌హాల్‌కు తాళం వేసిన మున్సిపల్ అధికారులు

చేర్యాల, మార్చి 27: ఆస్తి పన్ను బకాయి ఉండడంతో బుధవారం మున్సిపల్ కమిషనర్ గోల్కండ నర్సయ్య ఆధ్వర్యంలో సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని పీఎంఆర్ గార్డెన్‌కు తాళం వేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధిక పన్నులు బకాయి ఉన్న స్కూల్స్, కాలేజీలు, ఫంక్షన్‌హాల్స్, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్ల యజమానులు వెంటనే బకాయిలు చెల్లించకపోతే సీజ్ చేస్తామన్నారు. మార్చి 31లోగా ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ విధించే వడ్డీలో 90 శాతం రాయతీ పొందాలన్నారు.మేనేజర్ జె.ప్రభాకర్, సర్వర్, శ్రీనివాస్, శశి ప్రీతం, గంగాధర్, వెంకటేశ్, శ్రవణ్ ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

చేర్యాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

చేర్యాల, మార్చి 27 : ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ అన్నారు.లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పట్టణంలో ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో చేర్యాల శ్రీను, ఎస్సై దామోదర్, కొమురవెల్లి ఎస్సై నాగరాజు, మద్దూరు ఎస్సై యూనస్ అలీ, కోహెడ ఎస్సై తిరుపతి, అక్కన్నపేట ఎస్సై వివేక్, డివిజన్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సీఐఎస్ఎఫ్‌లతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలి : సీపీ

దుబ్బాక, మార్చి 27: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బుధవారం దుబ్బాక సర్కిల్ లోని పీఎస్‌ను సిద్దిపేట సీపీ అనురాధ సందర్శించారు. క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లపై ఆరా తీశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున బైండోవర్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా దృష్టి సారించాలన్నారు. ఓటర్లు ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏసీపీ మధు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్సై గంగరాజు పాల్గొన్నారు.

రేపు నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం

తొగుట, మార్చి 27: దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీకర్‌రె